తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
24 మార్చి 2026
పేజీలు : 8

# 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక



వార్తా మెయిన్ పేజీలో

- సకాలంలో రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలి
- రబీ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఈ-నామ్ 2.0 అమలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

వార్తా మెయిన్ పేజీలో

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి :కలెక్టర్



వార్తా మెయిన్ పేజీలో



## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏ, బీ వింగ్ పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు

### ప్రధాన కార్యదర్శులుగా సయేందర్ రెడ్డి





మంథని, మార్చి 23, ( జనం సాక్షి) :
మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు, ప్రధాన కార్యదర్శులుగా సయేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం మంథని కోర్టు ఆవరణలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కెవిఎల్ఎన్, హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా ముస్కుల సయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి, కార్యదర్శిగా కటుకం శ్రీనివాస్, కోశాధికారిగా సుభాష్, లైబ్రరీ కార్యదర్శిగా రాచర్ల రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సైకం భాస్కర్ రెడ్డి, లోకే రాధాకిషన్, శ్రీలక్ష్మి, శభానా లు ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది కూ సత్యనారాయణ తెలిపారు.

## బోధన్ డివిజన్ ఆత్మ చైర్మన్ గా వక్కలపూడి కృష్ణారావు ఏకగ్రీవ ఎన్నిక



**బోధన్, మార్చ్ 23 ( జనంసాక్షి ) :**
బోధన్ డివిజన్ ఆత్మ చైర్మన్ గా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన వక్కలపూడి కృష్ణారావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ డివిజన్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ బ్లాక్ లెవల్ సలహా కమిటీ సమావేశంను నేడు నిర్వహించారు. ఈ మేరకు ఐదు మండలాలకు చెందిన రైతు సభ్యులు జైతాపూర్ గ్రామానికి చెందిన వక్కలపూడి కృష్ణారావు ను ఆత్మ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన 25 మంది రైతు సభ్యులతో పాటు బోధన్ ఇంచార్జి ఏడిఏ సంతోష్ నాయక్, ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, నవీపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**రైతుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతా:ఆత్మ చైర్మన్ వక్కలపూడి కృష్ణారావు**

ఆత్మ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం చైర్మన్ వక్కలపూడి కృష్ణారావు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని స్పష్టం చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి అందించిన ఆత్మ చైర్మన్ హోదాను వమ్ము చేయకుండా రైతుల శ్రేయస్సు కోసం వారి ఆలోచనలను ప్రతి రైతుకు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. సంఘ రైతుల సలహాలను సూచనలను తీసుకోవడంతో పాటు పంటల విధానంలో శాస్త్రీయ విధానం అవలంబించే విధంగా రైతు లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు సాధించే విధంగా రైతుల వెన్నంటే ఉంటూ వారు ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా ప్రత్యేక ప్రణాళికలను సంఘ సభ్యులు, అధికారుల సమిష్టి కృషితో రూపొందించి అమలు చేయడం జరుగు తుందనిఆత్మ చైర్మన్ వక్కలపూడి కృష్ణారావు స్పష్టం చేశారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్



బోధన్, మార్చి 23 ( జనంసాక్షి ) :
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పండించిన పంటను గిట్టుబాటు ధర అందించే విధంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ స్పష్టం చేశారు. సోమవారం సాలూర మండల కేంద్రంలో సాలూర సహకార సంఘం ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవికుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల కోసం కోట్లాది రూపాయలతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతుకు పంట పెట్టుబడి సహాయం కింద రైతుబంధు అందించడంతోపాటు రైతులకు బోనస్ ను అందిస్తుందన్నారు. అయితే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెనగ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని దళారుల బారిన పడకుండా తమ పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన కోరారు. దళారుల మాటనమ్మి చేతికొచ్చిన పంటను తక్కువ ధరకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించడం ద్వారా గిట్టుబాటు ధర వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతుల పక్షపాతి అని అందువల్లనే రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పిఐసి శ్రీనివాస్, సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారిణి శ్వేత, సహకార సంఘం ఇన్చార్జి కార్యదర్శి సంజీవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందర్న రవి, మాజీ సహకార సంఘం చైర్మన్ లు అల్లే జనార్ధన్, శివకాంత్ పటేల్, ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్, తగ్గెల్లి సర్పంచ్ బేగరి అరుణ భూమయ్య, సాలూర నాయకులు ఇల్తెపు శంకర్, నాగరాజు, బుయ్యన్ సురేష్, ఖాజాపూర్ అశోక్, కేజీ గంగారం, బసవంతరావు పటేల్, ఏఈఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఫారెస్ట్ అధికారి రవికుమార్



**జగిత్యాల జిల్లా క్రైమ్ 23 జనంసాక్షి**
ప్రపంచ ప్రపంచ అటవీ దినోత్సవం 21న పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ శాఖలో అత్యంత ప్రతిభ చూపెట్టిన జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రేంజ్ పరిధిలో డిప్యూటీ రేంజర్ గా పనిచేస్తున్న జి రవికుమార్ ని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంస పత్రం నేరుగా అటవీశాఖ ఉన్నత అధికారుల సమక్షంలో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి సువర్ణ, అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి నదీమ్, అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్ ఉన్నతాధికారుల సమక్షంలో విశిష్ట సేవలను ఫారెస్ట్ లో అందించినందుకు ఉత్తమ ప్రశంస పత్రం అందడం పట్ల జిల్లా అటవీ అధికారి బృందం జి రవి కుమార్ ను సన్మానించి ప్రశంస పత్రం అందించారు. ఫారెస్ట్ అధికారుల అసోసియేషన్ నాయకులు బృందం జి రవికుమార్ ను అభినందించారు.



# ప్రపంచ జల - ప్రపంచ వాతావరణ దినోత్సవం వేడుకలు

**రాయికల్, జనంసాక్షి :**
రాయికల్ మండలంలోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం (మార్చి 22) మరియు ప్రపంచ వాతావరణ దినోత్సవం (మార్చి 23) వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిరణ్ గారు నీటి సంరక్షణ గురించి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, నీటి సంరక్షణ,వేసవి దృష్ట్యా ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు. వాతావరణ రక్షణగురించి జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ బొమ్మకంటి రవికుమార్ గారు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలని, నీటిని వృధా చేయకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ ( ఎన్జిసి ) సభ్యులు మరియు విద్యార్థులు,ఉపాధ్యాయులు వసంతరావు, రాజశేఖర్, మహేష్, ఆనంద్, రాజన్న, రజిత, మల్లారెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్, జీవన్ రెడ్డి లు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం

## బిఆర్ఎస్ మండల నాయకులు..



**గంభీరావుపేట మార్చి 23(జనంసాక్షి);**
రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం జరిగిందంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలు సోమవారం రోజు పాత్రికేయ సమావేశం నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనారిటీలకు అన్యాయం జరిగిందని, అమలు కానీ హామీలతో అధికారంకు వచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఇకనైనా ప్రజల కొరకు ప్రభుత్వం పని చేయాలని సూచించారు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని, ఈ ప్రభుత్వం చెప్పిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు, ఈ కార్యక్రమంలో శివయ్య, శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి, చిలుక ప్రశాంత్, గ్యాల దేవరాజు, ఎగదండి అర్జున్, శ్రీమతి, నాగారపు దేవేందర్, కిషన్ రావు, కొత్తపెల్లి శ్రీనివాస్, కిషన్ గౌడ్, వీరబోయిన సంజీవ్, సందీప్, దోసల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ ఎస్సైకి చిరు సన్మానం

**మల్లాపూర్,మార్చి 23 (జనంసాక్షి)**



మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావుపేట గ్రామంలో రాయికల్ మరియు మల్లాపూర్ మండల స్థాయిలో నర్సింగం సార్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై అనిల్ యాదవ్కు వేంపల్లి ఉపసర్పంచ్ రొడ్డ రాజు హారిక చిరు సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ రాజేందర్ వెంకట్రావుపేట సర్పంచ్ వెంకటేష్ ఉపసర్పంచ్ రొడ్డ రాజు హారిక తోట గంగారెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శ్రీనివాస్ రెడ్డి మీనుగు చంద్రశేఖర్ పోతు గోపి శేఖర్ రంజాన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ఇదేనా

**ముస్తాబాద్ మార్చి 23 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీకి కూత దూరంలో మినీ ట్యాంక్ పాకరుబట్టి నీరు లీకేజీ ఐ రోడ్డుపైన వృధాగా పోతున్నాయి. ఓ పక్క ప్రభుత్వం 99 రోజులు ప్రజా పాలన అన్ని శాఖలకు సంబంధించి పనులు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం చేపడుతుంటే కొన్ని గ్రామాలలో ప్రజా పాలన ఈ విధంగా కొనసాగుతుందని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు.

## 50 వ సారి రక్తదానం చేసిన రక్తదాతల సేవా సమితి అధ్యక్షుడు బోనగిరి శివకుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనంసాక్షి)**
అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దోమకొండ కు చెందిన అనీమియా తో చికిత్స పొందుతున్న పందరికి అత్యవసరంగా ఓ పాజిటివ్ గ్రూప్ రక్తం మూడు యూనిట్స్ అవసరం ఉండగా విషయం తెలుసుకున్న రక్తదాతల సేవ సమితి అధ్యక్షుడు బోనగిరి శివ కుమార్ 50 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధి శ్రీధర్ పటేల్ రక్త దాత శివ కుమార్ గురించి మాట్లాడుతూ సేవా సమితి ప్రారంభించి గత 20 సంవత్సరాల నుండి తనూ రక్త దానం చేస్తూ 24 గంటలు అందరికి అందుబాటులో ఉంటూ అత్యవసరం ఉన్న వారికి ఎన్నో వేల మందికి దాదాపు 20000 వేల మందికి రక్తం ఇప్పించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన శివ కుమార్ నేటి యువతకు ఆదర్శం అని కొని యాడారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రంజిత్, మనోజ్, మరియు పేషంట్ కుటుంబసభ్యులు,బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# 70వసారి రక్తదానం చేసిన యాదవ రాజుకు సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



70వసారి రక్తదానం చేసిన రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజును ఘనంగా సన్మానించిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ షహీద్ దివాస్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు , సుకుదేవ్ 95వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ మున్సిపల్ పరిధిలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో 70వ సారి రక్తదానం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవరాజును కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. గత 35 సంవత్సరాలుగా సంస్థ ఎడల ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గత సంవత్సరం కూడా 157 రక్తదాన శిబిరాలు నిర్వహించి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లండన్ సాధించారు .అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈరోజున రక్తదాన శిబిరాములను నిర్వహించడం జరిగినది. అందుకాను ఈ సంవత్సరానికి కర్మయోగి అవార్డును వారు అందుకోవడం జరిగినది. ఇలాంటి ఆదర్శ మూర్తులు సమాజానికి ఎంతో అవసరం. ఇలాంటి ఆదర్శ మూర్తుల ప్రేరణతో యువత వారి వద్ద ప్రశిక్షణ పొంది,దేశభక్తి ,క్రమశిక్షణ సేవా నిరతిలాంటి సద్గుణాలను కలిగి సమాజానికి ఎంతో కొంత సేవ చేసేటటువంటి పౌరులుగా ఎదగాలనేది వారి యొక్క ముఖ్య ఉద్దేశం అందుకుగాను ఈ దేశము నాకేమిచ్చింది అనేది కాకుండా- ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేది ముఖ్యమైనటువంటి ఒక సందేశాత్మక ప్రేరణ నినాదం మనకు కనిపిస్తా ఉంది. యువతకు ఎంతో ఆదర్శనీయులు, మార్గంలో వీరి బాటలో శిక్షణలో ఈనాటి యువత నడవాల్సిన సమయం ఉంది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొల్ల తిరుపతి, నరేష్, రాజు, తహీర్పాష , కార్యకర్తలు, అభిమానుల మధ్యన ఆయనకు ఘన సన్మానం చేశారు.అందరూ హర్షద్వానాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మండల బిసీ సాధికారిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్యను, నియమించారు రాష్ట్ర అధ్యక్షులు

**ముస్తాబాద్ మార్చి 23 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల బీసీ సాధికారిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా చిప్పలపల్లి గ్రామానికి చెందిన సుద్దాల దేవయ్యను నియమించినట్లు బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ప్రకటించారు. ఈ నియామకానికి ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సుద్దాల దేవయ్య మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ ఇంచార్జి పొలాస నరేందర్, యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నరేంద్ర చారి, అలాగే మండలంలోని అన్ని బీసీ కుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు . చిప్పలపల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# బడ్జెట్ లో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రజా ప్రభుత్వం

## ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

రుద్రంగి మార్చి 23 (జనం సాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేసిందని రైతు పక్షపాతి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో తెలంగాణలో రైతులకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రైతులకు రాష్ట్ర 2026-27వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసా రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను భారతదేశంలో ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమని అన్నారు. నిన్నటి రోజున సిద్దిపేట జిల్లా నర్మెట లో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, వ్యవసాయంలో లాభసాటి పంటలైన ఫామ్ ఆయిల్ వివిధ వాణిజ్య పంటలను వేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని సాగునీరు అందించే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతులకు అండగా నియోజకవర్గంలోని అనేక చెరువులు నింపడం కోసం ఎల్లంపల్లి నుండి నీటిని తీసుకురావడమే కాకుండా గత ప్రభుత్వం అరుద్ధాంతరంగా ఆపివేసిన కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందని రాబోయే కాలంలో రైతులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే



లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి విక్రమార్క,ఈ ప్రాంత ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ లకు రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.




## అమరవీరుల స్ఫూర్తితో యువత ముందుకు ?

**ఎస్.ఆర్.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో షాహిద్ దివస్ పాదయాత్ర**

**కరీంనగర్ టౌన్ మార్చి 23 (జనంసాక్షి)**

మేరా యువభారత్ మరియు ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో షాహిద్ దివస్ సందర్భంగా ఘనంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ వెంకట రాంబాబు మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంచేందుకు ఎస్.ఆర్.ఆర్ కళాశాల నుండి వర్క్ షాప్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్జున్, ఎలిజబెత్ రాణి, వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నితిన్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, సోము నరసయ్యతో పాటు అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల లయన్స్ క్లబ్ వారి రేకుర్తి ఉచిత నేత్ర వైద్యం శిబిరము




**మల్లాపూర్,మార్చి 23(జనంసాక్షి)**

కోరుట్ల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సాతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున రేకుర్తి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం మరియు అవసరమైన వైద్య సేవలను చేరవెయ్యడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 27 కంటిలో మోతె బిందు ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించారు. అలాగే కంటి ఆపరేషన్లు చేసి మరుసటి రోజున తిరిగి వారి ఇంటికి పంపిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్ ,కల్లెం గంగా రెడ్డి,సాతారం సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి మరియు లాండ్స్ క్లబ్ మెంబర్స్, ఏఎన్ఎం హేమలత, ఎమ్ఎల్ హెచ్ పి,సరిత ఆశ వర్కర్లు రాజేశ్వరి లత, గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జంతు జనన నియంత్రణ ప్రారంభించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనం సాక్షి) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా వెటర్నరీ, పశుసంవర్ధక అధికారి మునిసిపల్ కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో జంతు జనన నియంత్రణ కార్యక్రమాన్ని అత్యవసరంగా, కేవలం రెండు రోజుల్లోనే ప్రారంభించాలని సూచించారు.ప్రస్తుతం అందుబాటులో లేని అవసరమైన ఔషధాలను వెంటనే కొనుగోలు చేసి, వాటి లభ్యతను నిరంతరం నిర్ధారించాలని ఆదేశించారు.అదేవిధంగా, ఏ బి సి కార్యక్రమాన్ని ఆలస్యం లేకుండా ప్రారంభించి, ముందుగా దొమకొండలో అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు.సంబంధిత జిల్లా అధికారులు ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

## ఎస్సి కార్పొరేషన్ రుణాల గడువు పొడిగించాలని కలెక్టర్‌కు వినతి

**కరీంనగర్ టౌన్ మార్చి 23 ( జనంసాక్షి)**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ, ఎస్సి కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల దరఖాస్తు గడువు మార్చి 24 వరకు మాత్రమే ఉండటంతో అనేక మంది మున్సిపల్ కార్మికులు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు.వరుస పండుగల సెలవుల కారణంగా కార్మికులు అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయలేకపోయారని పేర్కొంటూ, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎస్సి కార్పొరేషన్ అందిస్తున్న ఈవీ వాహనాల రుణాల దరఖాస్తు గడువును కనీసం మరో 10 రోజులు పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ ఈ గడువు పొడిగింపు నిర్ణయం తీసుకుంటే వారికి ఎంతో ఉపయోగపడుతుందని, జీవనోపాధి మెరుగుపడే అవకాశాలు పెరుగుతాయని సిఐటియు తరపున జిల్లా కలెక్టర్ ని కోరారు.

## బిజేపీ నాయకులని ముందుస్తుగా అరెస్ట్




**కథలాపూర్, మార్చి 23(జనంసాక్షి )**

కథలాపూర్ మండల బీజేపీ నాయకులని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా కథలాపూర్ మండల బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని మండల బీజేపీ అధ్యక్షుడు మల్యాల మారుతీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 6గ్యారంటీలను అమలు చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని తెలియజేస్తున్నాం.

## ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ.వలస వాదుల పాలన అంతంకావాలని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం ఉద్యమించి, ఉరితాడును మాలగా స్వీకరించి మా జీవితాలు సిద్ధాంతాల కన్నా గొప్పకాదు, బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టాలని దేశం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లు మరణించి నేటికీ 95 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచిపోయారు నేటి యువత భగత్ సింగ్, రాజు గురు సుఖదేవ్ ల స్ఫూర్తితో ఈ దేశం కోసం, ఈ ప్రజల హక్కుల కోసం, ఈ సంపాదన ఈ దేశ ప్రజలకే చెందే విధంగా మరో పోరాటాలకు సంసిద్ధం కావడమే భగత్ సింగ్, రాజుగురు సుఖదేవులకు నిజమైన నివాళులు అర్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, శ్రీనివాస్, కొమురయ్య, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ వార్షిక అంచనా బడ్జెట్ రూ.55.09 కోట్లు ఆమోదం



**మంథని, ( జనంసాక్షి):**

పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వొద్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ మనోహర్ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో 2026-27 ఆర్థిక సంవత్సరంనకు అవసరమగు అంచనా రూ.55.09 కోట్ల బడ్జెట్ అంశాలు కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములోమున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం



**గన్నేరువరం, మార్చి 23 (జనంసాక్షి):**

గన్నేరువరం మండలకేంద్రంలో రైతు వేదికలో సోమవారం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ఇట్టి ఓరియంటేషన్ కార్యక్రమం రెండు విడుతలుగా గన్నేరువరం మండలం నందు ఏర్పాటు చేయడం జరిగినది.23.03.2026 నుండి 28.03.2026 వరకు మొదటి బ్యాచ్ 30.03.2026 నుండి 04.04.2026 వరకు రెండవ బ్యాచ్ లకు జనరల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి ఓరియంటేషన్ ప్రోగ్రాంలో నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు మెంబర్లకు తెలంగాణ పంచాయతీ రాజ్ యాక్ట్, ఆదర్శ గ్రామాల ప్రణాళిక, శానిటేషన్, ఈ పంచాయతీ అప్లికేషన్లు, బిల్డింగ్ పర్మిషన్లు, పన్నుల వసూలు, రికార్డు మెయింటెనెన్స్, ఉపాధి హామీ, మంచినీటి సరఫరా, ఆదాయ వ్యయాల, వార్డు మెంబర్ల విధుల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి గల్ఎంపీఓ సురేందర్,టిఓటి లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# వాడి వేడిగా గ్రామసభ

- సమస్యపై గ్రామస్తుల నిలదీత
- గ్రామపంచాయతీ నిధుల ఖర్చులపై నిలదీత
- సరైన సమాధానాలు చెప్పని అధికారులు

**శంకరపట్నం మార్చి 23 జనంసాక్షి**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ గోదరి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారి సమస్యలను గ్రామ అభివృద్ధి పై ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామంలోని పలు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఇళ్ల చుట్టూ డ్రైనేజీ నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోందని, ఈ మురికి నీరుతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులను ఏ ఏ పనులపై ఎంతెంత వెచ్చించారో తెలపాలని నిలదీయగా పంచాయితీ కార్యదర్శి అప్పటికప్పుడు లెక్కలు రాసుకొని వచ్చి సరైన వివరణ ఇవ్వకుండా పొంతనలేని విధంగా ఖర్చులు చూపెట్టారని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలోని తాగునీరు బావులలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని ప్రజలు పేర్కొన్నారు. గ్రామానికి ఎప్పటినుండో తాగునీరు అందిస్తున్న మంచినీళ్ల బావిలో చెత్తాచెదారంతో కలుషితమవుతుందని నీరు కలుషితం అవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని కుక్కలు కోతుల సమస్యపై ప్రజలు అడగగా పై అధికారులకు సమస్యను వివరించామని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. రైతుల పంట పొలాలను పందులు నాశనం చేస్తున్నాయని గత పాలకుల నుంచి ఇప్పటివరకు ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గ్రామాభివృద్ధిలో ఎంత ప్రాముఖ్యమైన రోడ్డు వెడల్పు కార్యక్రమం సగంలోనే ఆగిపోయిందని గత కొద్దిరోజులుగా హడావుడి చేసిన పంచాయతీ పాలకవర్గం ఆ పనులను నిలిపివేసిందని అలాంటప్పుడు అంబేద్కర్ నుండి ఎస్సీ కాలనీ వరకు మాత్రమే రోడ్డును వెడల్పు ఎందుకు చేశారని గ్రామంలో ఇంకా రోడ్డు వెడల్పు చేయకపోవడానికి వెనుక ఆంతర్యం ఏమిటో అని విస్మయం వ్యక్తం చేశారు. దీనిపై గ్రామ సర్పంచ్ ను వివరణ కోరగా త్వరలోనే అందరికీ నోటీసులు ఇచ్చి రోడ్డు వెడల్పును కచ్చితంగా చేసి తీరుతామని పేర్కొన్నారు. ఇలా అనేక రకాల గ్రామ సమస్యలను గ్రామ సభలో చర్చించారు. దీంతో గ్రామసభ కాస్త రసాభాసగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు యువకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.